నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఏప్రిల్ 09 , 2024 | www.navatelangana.com

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రజలందరికీ రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శ్రీకోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే క్రోధీనామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.సరికొత్త ఆశలు, నిండైన నవ్వులు ఆనందాలతో ఉగాది ఆహ్వానించాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలకు శుభం కలగాలని వారి ఆశలు,ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తుందని అన్నారు.భవిష్యత్తులో పేద ప్రజలందరికీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.ప్రజలంతా కుటుంబ సభ్యులకు కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విద్యార్థినులు జేఎన్టీయూహెచ్ పాఠ్యప్రణాళికలో భాగంగా సోమవారం కొత్తగూడెం థర్మల్ విద్యుత్ (కేటీపీఎస్) ఉత్పాదక కేంద్రాన్ని సందర్శించారు. 1800 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన నాలుగు యూనిట్ల ద్వారా బొగ్గు ఇంధనం గా ఉపయోగించి ఏ విధంగా ఉత్పత్తి చేయటం జరుగుతుందోఅక్కడ ఉన్న నిపుణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్ మాట్లాడుతూ ఇలాంటి సాంకేతిక పర్యటనల వల్ల విద్యార్థినిలు క్షేత్రస్థాయిలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత విద్యా విధానాలకు దోహదపడే విధంగా తమను తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ సాంకేతిక పర్యటనలో బ్రాంచ్ విభాగాధిపతి పూజ, టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, సురేష్, వెంకటరమణ భాస్కర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.



సూర్యుడి భగభగతో ఉపాధిహామీ కూలీలు అల్లాడిపోతున్నారు.తాగేందుకు నీళ్లు లేక.. సేదతీరేందుకు నిలువ నీడకరువై అవస్థలు పడుతున్నారు. మండలంలో గతవారం రోజుల నుంచి 43డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనంఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉపాధి కూలీలు పనిచేసే చోట నీడ, నీరు వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా అలాంటి చర్యలు ఏమీ తీసుకోవడంలో దీంతో కూలీలు ఎర్రటి ఎండలో పనిచేస్తూ వడదెబ్బబారిన పడుతున్నారు.

నీడ,నీళ్లు కరువు

- ఎర్రటెండలో ఉపాధి హామీ పనులు
- ఇబ్బందులు పడుతున్న కూలీలు

నవతెలంగాణ-చండూరు

ప్రస్తుతం వేసవి కాలం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నుండి 45 వరకు ఉన్న తరుణంలో ప్రజలు అత్యవసర సమయంలోనే బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ, ప్రభుత్వాలు ఆదేశాలు చేస్తుంటే మరోపక్క అదే ఉష్ణోగ్రతలో ఉపాధి పనులను ఎర్రటి ఎండలోనే కొనసాగిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు తాగునీరు, అనుకోకుండా కూలికి ఏదైనా అయితే ప్రథమ చికిత్సను అందించేందుకు హెల్త్ కిట్లు, ఎండ నుండి సేద తీరేందుకు టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడ కూడా ఈ వసతులు కల్పించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో కూలీలు చేసేదేమీ లేక ఎర్రటి ఎండలోనే పనులు చేస్తూ వడదెబ్బకు గురవుతున్నారు.

చండూరు మండలంలో 9,715 మంది జాబ్ కార్డులో గాను 4,663 మంది ఉపాధిహామీ పనిని వినియోగించుకుంటున్నారు.గ్రామాల్లో ఉపాధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. పని ప్రదేశాల్లో కావాల్సిన సౌకర్యాలను అందజేయాలి. కానీ సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమౌతుందని చెప్పొచ్చు. ఈ పథకంలో భాగంగా నిత్యం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలు తాగునీటిని ఇంటి నుండి బాటిళ్లతో తీసుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది .

ఏప్రిల్ ఒకటి నుండి నీటి వసతిని కల్పిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. నీళ్లు, నీడ సౌకర్యం కల్పించడంలేదు. కూలికి ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రథమ చికిత్స అందించేందుకు హెల్త్ కిట్లు, టెంట్లు ప్రభుత్వం నుండి అందలేదని సమాచారం. 2011 నుండి ఇప్పటివరకు పని ప్రదేశాల్లో ప్రభుత్వం టెంట్ల ఏర్పాటుకు నిధులనువిడుదల చేయడంలేదు. ఫలితంగా ఉపాధి కూలీలు ఎర్రటి ఎండలోనే పనులు చేయాల్సిన పరిస్థితి ఉంది.

చెట్లు నీడే శరణ్యం

పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు ఎండ నుండి సేద తీరేందుకు చుట్టుపక్కల గల చిన్న చిన్న చెట్లే శరణ్యమంటున్నారు. ఉపాధి పనులు చెరువుల్లో నడవడం వల్ల కొన్ని కొన్ని ప్రదేశాలలో ఆ చెట్లు కూడా ఉండకపోవడంతో వడదెబ్బకు గురై అనారోగ్యాల పాలవుతున్నారు.

పని ప్రదేశంలో దెబ్బ తగిలినా పట్టించుకోలేదు

గంట పద్మ ఉపాధికూలీ శిర్దపల్లి



పని చేస్తుండగా పక్కనుండి గడ్డపార వచ్చి కను గుడ్డు కు దెబ్బ తగిలింది. దీంతో ముఖం వాసింది. గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి చూయించుకున్నాను. ప్రైవేట్ లో మందులు కొనుక్కొని వాడాను. ఖర్చులకు డబ్బు ఇవ్వలేదు. ఇంకా సమస్యతోనే ఉన్నాను. పని ప్రదేశంలో దెబ్బలు తగిలితే పట్టించుకోవడం లేదు, అధికారులు చొరవ చూపలి

ఎలాంటి సౌకర్యాలు లేవు

సల్ల అంజిరెడ్డి ఉపాధికూలీ శిర్దపల్లి



పని ప్రదేశంలో ఎలాంటి సౌకర్యాలు లేవు, తాగేందుకు నీటిని ఇంటి నుంచే తెచ్చుకుంటున్నాం. నీడ కోసం టెంట్లు లేవు. గడ్డపారలు కూడ ఇవ్వడం లేదు. ఎండలోనే పనులు చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉండటంతో ఇబ్బందులు పడాల్సివస్తోంది. అధికారులు ఈ సమస్యపై దృష్టిసారించి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి.

ఆ ఊరి గ్రామపంచాయతీ వారే సప్లై చేయాలి

ఏపీవో శ్రీను



ప్రస్తుతం.... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఏ గ్రామపంచాయతీ నుండి ఉపాధి పనులు చేస్తున్నారో ఆ గ్రామపంచాయతీ నుండి కూలీలకు నీడ, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందించాల్సి ఉంది.. గతంలో సెంట్రల్ ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేది, తద్వారా అందజేసేది. ప్రస్తుతం వాళ్లకు లేదు.

వికలాంగులు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు

- 45 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికే ఈ అవకాశం
- కలెక్టర్ దాసరి హరిచందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



85 ఏండ్లు నిండిన వయోవృద్ధులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ విధానం కల్పించినట్లుగానే, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని వికలాంగులకు హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పోలింగ్ కేంద్రానికి కి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా, అలాగే ఫారం 12-డి లో హోం ఓటింగ్ కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోవికలాంగులు, ట్రాన్స్ జెండర్ లకు ఉద్దేశించి ఓటు హక్కు ప్రాధాన్యత పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమాట్లాడారు. జిల్లాలో ఉన్న వికలాంగులందరూ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ట్రాన్స్ జెండర్లు ఓటు వేయడమే కాకుండా, ఓటింగ్ పై అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఓటు అవగాహన పై ర్యాలీలు తీయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్స్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 45 శాతం కంటే ఎక్కువ వికలత్వం ఉన్న పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ సక్కుబాయి, ట్రాన్స్ జెండర్స్ నాయకురాలు నందినిపాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక జహంగీర్‌ను గెలిపిద్దాం

- బీఆర్ఎస్ అవినీతి భాగోతాలు బయటికి వస్తున్నాయి
- అవినీతిని పెంచి పోషించడంలో బీజేపీ పాలన తారాస్థాయికి చేరింది
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



ప్రజల మనిషి నిరంతర ప్రజా సేవకుడు ప్రజా ఉద్యమ నాయకుడు ప్రశ్నించే గొంతుక.. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ని భువనగిరి ఎంపీగా గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 35 ఏండ్ల కమ్యూనిస్టు రాజకీయ జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొని నిజాయితీగా ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్ ను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలనికోరారు. ప్రశ్నించేవారు లేకుంటే సమాజం అధోగతి పాలవుతుందని, తప్పుడు ఆలోచనలే రాజ్యం ఏలుతాయని పేర్కొన్నారు. పదేండ్లుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ అవినీతి భాగోతాలు ఒక్కొక్కటి బయటపడుతున్నాయని చెప్పారు. ప్రజాక్షేత్రంలో ప్రజాగ్రహానికి గురైన బీఆర్ఎస్ గతే బీజేపీ ప్రభుత్వానికి పట్టబోతుందన్నారు. దేశ సంపదను కాజేసే ఆర్థిక నేరగాళ్లను కాపాడుతూ మరోవైపు ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తూ 306 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఎంపీలపై సీరియస్ నిరారోపణలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ ,దండు రవి, మంద గోపాలు, యాదగిరి రెడ్డి, నాగరాజు, శ్రీను లింగారెడ్డి ,బోల్లెద్దు సైదులు ,మహమూద్ అలీ, శ్రీను పాల్గొన్నారు.

75 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

వేసవి సెలవుల్లో మండల పరిధిలోని 75 ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రణాళిక సిద్ధం చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరి శర్మ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టబోయే పనులకు సంబంధించి సోమవారం మండల విద్యాధికారి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవాస ప్రాం తంలో సీనియర్ సంఘ బంధం అధ్యక్షురాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి చైర్మెన్‌గా నామినేట్ చేయబడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్ గా వ్యవ హరిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, పంచాయతీరాజ్ ఏఈ ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ పాల్గొన్నారు.

కేసీఆర్ పేరుతో తొలగింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులోని కేసీఆర్ కళాభారతి మినీ రవీంద్రభారతి ఆడిటోరియమ్ ముందున్న పేరులోకేసీఆర్ పేరుపై అధికారులు వైట్ పేపర్ అంటించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. అదేవిధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించారు, గోడలపై రాతలు చేరిపి వేశారు. అయితే ఇటీవల కాంగ్రెస్ నాయకులు మినీ రవీంద్ర భారతికకేసీఆర్ పేరు తొలగించాలని మిర్యాలగూడ ఆర్డీఓ, ఎఆర్ఓ జి. శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేశారు. అప్పుడు వారు దృష్టి పెట్టి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు వ్యతిరేకంగా ఉందని పేరు తొలగించాలని మునిసిపల్ ఆధికారులను ఆదేశించడంతో తొలగిచడం సునాయాసం కాకపోవడంతో పేరు మీద వైట్ ప్లాస్టిక్ పేపర్ అతికించారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ -మునుగోడు



ఉపాధి హామీ కూలీలకు రెండు నెలలుగా రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పులిపల్పుల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కార్మికులతో మాట్లాడారు. మూడోసారి నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ చట్టం పనిని , ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఉపాధి హామీకి నిధులను పెద్ద ఎత్తున కోత విధించిందన్నారు. గతేడాది 90 లక్షల కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం రూ.63 లక్షల కోట్లకు తగ్గించిందన్నారు. కోట్లాదిమంది గ్రామీణ పేదలు పనుల్లేక వలసల దారి పడుతున్నారన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొలుగురి యాదయ్య, ఉపాధ్యక్షులుగా కంభంపాటి మారయ్య, దుర్గమ్మ, ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి పూలమ్మ, సహాయకార్యదర్శులుగా నీలకంఠ సైదమ్మ, సింగం లింగమ్మ, కోశాధికారి పగిళ్ల లింగమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, నాయకులు కంభంపాటి మారయ్య, బొలుగూరి యాదయ్య, నీలకంఠ సైదమ్మ, కంభంపాటి పూలమ్మ దుర్గమ్మ, సింగం లింగమ్మ లక్ష్మి పగిళ్ల జయమ్మ, కవిత, యాదయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ - చండూరు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ గెలుపు కోసం ఇంటింటికి ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గంలో కమ్యూనిస్టులు ప్రాతినిధ్యం వహించి అభివృద్ధి చేశారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంకోసం కమ్యూనిస్టులను గెలిపించుకోవాలన్నారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వివక్ష చూపిందన్నారు. ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు. అభ్యుదయ వాదులకు, అవకాశవాదులకు మధ్య ఈ పోటీ కొనసాగుతుందన్నారు. డబ్బులు వెదజల్లి గెలవాలని చూస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శిమొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, గ్రామ నాయకులు ఈరటి వెంకన్న, బుర్కల అంజయ్య గౌడ్,ఈరగట్ల స్వామి, బల్లెం స్వామి, కొత్తపల్లి లక్ష్మమ్మ యాదయ్య, వెంకన్న పాల్గొన్నారు.

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలో క్రీడా ప్రాంగణంలో మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, వ్యక్తుల మధ్య స్నేహభావ సంబంధం పెరగడం కోసం ఎంతో దోహదపడతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు సిరాజ్ ఖాన్, ఎంపీటీసీ జగన్ నాయక్, మాజీ సర్పంచులు మాడుగుల యాదగిరి, బీమ్ సింగ్, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్ నాయక్, లాలూ నాయక్, మాజీ ఉప సర్పంచ్లు గంధం సురేష్, మంగ్యా నాయక్ ,ఏ కుల సురేష్, కైసర్ ఖాన్, సుధాకర్, కోడి దాల వెంకటయ్య, శ్రీను, క్రీడ ఆర్గనైజర్స్ జానీ, హబీబ్ పాల్గొన్నారు.

సునీల మృతదేహానికి నివాళులు

నవతెలంగాణ -చిట్యాల టౌన్



పట్టణ కేంద్రానికి చెందిన పాల సంఘం చైర్మెన్ వరకాంతం నరేందర్ రెడ్డి మాతృమూర్తి వరకాంతం సుమీల సోమవారం మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంటబీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు ఉన్నారు.

సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైన 50 వేల కు పై బడిన సామగ్రి కొనుగోలు చేసి ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి తీసుకెళ్లవలసి వస్తే సరైన ఆధారాలు తమవెంట ఉంచుకోవాలని ఎస్పీ చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఎవరైన శుభ కార్యాలకు కావలసిన గోల్డ్, ఇతర 50 వేలకు మించి ఉన్న సామగ్రిని తీసుకొని వెళ్ళేటప్పుడు సరియైన ఆధారాలు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఉల్లంఘనలు అధిగమిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ప్రజా ప్రాతినిధ్య చట్టం,1951 సెక్షన్ 123 , భారతీయ శిక్షా స్మృతి సెక్షన్ 171బి/171ఇ , ఇతర చట్టాలు ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

విద్యార్థినులు, మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో జాగ్రత్త గా ఉండాలని ఎస్పీ చందనా దీప్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కోసం పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. షీ టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులకు యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని తెలిపారు. ఫొటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

సర్క్యులర్ 1334ను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్




అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 వెంటనే ఉపసంహరించుకోవాలని, గత సంవత్సరం లో చేసిన సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు పి.సరిత, కే.సముద్రమ్మ డిమాండ్ చేశారు.సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్, డిడబ్ల్యూఓ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ గతంలో అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రూ.2లక్షలు, ఆయాకు రూ.లక్ష రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ను యథావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చాయన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్క్యులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పడం సరికాదన్నారు.టీచర్ కు రూ.2లక్షలు, ఆయాకు రూ.లక్ష రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తో పాటు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు ఎం. ప్రకృతాంబ, రాజేశ్వరి, స్వప్న, సరితా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
మంగళవారం | ఏప్రిల్ 09. 2024 | www.navatelangana.com

బండను సైతం వదలని అక్రమార్కులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో అనంతగిరి రోడ్డులో ఉన్న బండను చుట్టూ ప్రహరీ నిర్మించి బండను సైతం కబ్జా చేశారు. పెద్దచెరువు అలుగు పారే సమీపంలో ఉన్న బండను కూడా వదలని పరిస్థితి నెలకొన్నది. పట్టణంలో స్థలం విపరీతమైన ధరపలకడంతో అక్ర మార్కులు బండలను సైతం ఆక్రమిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వలన ఈ విధంగా జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



వరిధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో రైతులకు వరిధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రకటించి ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులు పండించిన వరిధాన్యానికి ప్రభుత్వ మద్దతుధరతో పాటు బోనస్ రూ.500 చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్‌లో వేలాది క్వింటాలుగా ధాన్యం కమీషన్‌దారులు, ఖరీదుదారులు కొనుగోలు చేశారన్నారు. వాటన్నింటికి మద్దతు ధర ఇప్పిస్తూ రూ.500 బోనస్ చెల్లించే విధంగా ప్రభుత్వ మద్దతుధర ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

- మరోపక్క గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరుతో ఎన్నికల కోడ్ ఉల్లంఘన
- బెల్ట్ షాపుల నిర్వహించే ప్రాంతాలపై కన్నెత్తి చూడని అధికారులు
- గ్రామాల్లో గల్లీకొక మందుల దుకాణం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు నేడు ప్రతి గ్రామంలోని గల్లికొకటి పుట్టుకొస్తున్నాయి. దీంతో గ్రామాల్లో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్ట్ షాపుల్లో మద్యం ఏరులై పారుతుంది. ఎన్నికలవేళ గ్రామాల్లో శాంతి భద్రతలో భాగంగా బెల్ట్ షాపులను అరికట్టాలని నిబంధనలు ఉన్న సంబంధిత శాఖ పోలీసులతోపాటు స్థానిక పోలీసులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో బెల్ట్ షాపుల యజమానులు రెచ్చిపోతున్నారు. ఒకవైపు ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రత పరిరక్షించడం కోసం పోలీసులు సమస్యాత్మక గ్రామాల్లో కవాతులు నిర్వహిస్తుంటే మరోపక్క మాకు ఇవేమీ సంబంధం లేదని మందుబాబుల అవసరాలు తీర్చేందుకే తమ పని తాము చేస్తున్నామని బెల్ట్ షాపు యజమానులు అంటున్నారు. మరోపక్క ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మద్యాన్ని ఎరగా వేసి తమ వైపు ఆకర్షించేందుకు ప్రయత్నాలు జోరుగా కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులలో మద్యం సేవించి అక్కడక్కడ గొడవలు జరుగుతున్నాయి. వీరు మండల కేంద్రాలలో ఉన్న వైన్ షాపుల నుండి పెద్ద మొత్తంలో మద్యాన్ని ఆటోలో తరలించి అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. నూతనంగా ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకొచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్ట్ షాపు నిర్వాహకులకు హద్దు అదుపు లేకుండా పోయింది. దీంతో వీరి వ్యాపారం మూడు క్వార్టర్లు... ఆరు బీర్లుగా ఈ దందా కొనసాగుతుంది. ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలోని ఆరు మండలాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ఇప్పటికే ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపుల యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా సమయపాలన పాటించకుండా అర్ధరాత్రి వరకు అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లోని కూలి పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటు పడి కూలి పనులకు సైతం పోకుండా నిత్యం మద్యం మత్తులో ఉంటున్నారు. ఒక్కో బెల్ట్ షాప్ దుకాణంలో ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా 50 రూపాయలు పైగా వసూలు చేస్తూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. గ్రామాల్లో హోటల్లో, కిరాణా షాపులు బెల్ట్ షాపులుగా



అడ్డాగా తయారవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు మాత్రం తమ దృష్టి అంతా సారాయి లిక్కర్ పైనే ఉండడంతో బెల్ట్ షాపుల దరిదాపులకు కూడా వెళ్లకపోవడంతో బెల్ట్ షాపుల పనితీరు ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాపులు అరికట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధం
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ -లక్ష్మణ్‌నాయక్

ఎన్నికలవేళ గ్రామాల్లో బెల్ట్‌షాప్ నిర్వహించడం చట్టవిరుద్ధం. త్వరలో తాము తుంగతుర్తి ఎక్సైజ్‌శాఖ పరిధిలో గ్రామాల్లో బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం.

చెరువుమట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని వివిధ గ్రామాల చెరువులలో రైతుల పేరుతో చెర్వుమట్టిని అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఐబీ ఏఈ స్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు దళారులు మట్టిని అక్రమంగా తరలించి పెద్దమొత్తంలో ప్రభుత్వ వనరులను దెబ్బతీయడం, చెరువుశిఖం నందే మట్టిని పోసి చెరువును ఆక్రమిస్తున్నారని పేర్కొన్నారు. తాము ఎవరికీ అనుమతి ఇవ్వడం లేదని, రైతులు మాత్రమే తోలుకోవచ్చన్నారు.

జిల్లా ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు

- జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ క్రోదినామ సంవత్సరం మరింత జనరంజకంగా సాగాలని జిల్లా రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ని సమపాళ్లలో పెట్టిస్తున్న పరుగులకు క్రోది తోడు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కోటి ఆశలతోడ శత కోటి పైబడి జనులు క్రోది కు స్వాగతం పలుకుతున్న శుభవేళ కోయిల గొంతులు కుహు కుహు మంటూ స్వాగతం పాడుచుండగ..షడ్రుచుల ప్రసాదం నైవేద్యం సమర్పిస్తున్న తొలి ఘడియల్లో ఉగాది పర్వదినోత్సవాన్ని జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి ఆయన నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీ గురుకులాలకు ప్రకటించని సెలవులు

- ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-సూర్యాపేట

రంజాన్ పండుగ సందర్భంగా ఇప్పటివరకు మైనార్టీ గురుకులాలకు సెలవులు ప్రకటించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే రంజాన్ పండుగ సందర్భంగా తల్లిదండ్రులు అన్ని స్కూళ్ల ముందు పిల్లల కోసం ఎండలో ఉపవాసం ఉంటూ ఎదురు చూస్తున్నారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా 204 మైనారిటీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఈ క్రమంలో రంజాన్ పండుగ ఇంకా రెండు మూడు రోజుల్లో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు సంబంధించిన శాఖ వారు పాఠశాలలకు సెలవులు ప్రకటించక పోవడం గమనార్హం. పండుగ10 లేదా 11 వ తేదీన జరుపుతారా అనేది కచ్చితంగా ఇంకా నిర్ణయింపబడలేదు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఇదిగాక పిల్లలకు కొత్త బట్టలు కొనుగోలు చేసుకొని పండుగకు సన్నద్ధం అవ్వాల్సి ఉందని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సైతం ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకుని 15 వ తేదీ నుండి పరీక్షలు నిర్వహిస్తున్నది. అయినప్పటికీ సంబంధిత శాఖ సెక్రెటరీ అయేషా మస్రత్‌ఖానం మాత్రం గురుకులాలకు నేటి వరకు కూడా సెలవులు ప్రకటించలేదు. ప్రస్తుతం పాఠశాలల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు గల పిల్లలు మాత్రమే ఉన్నారు. వీరికి ఎటువంటి బోర్డ్ ఎగ్జామ్స్ కూడా లేవని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. కాగా దేవుడు కరుణించినా పూజారి కనికరించడన్నట్టుగా గురుకులాల సెక్రెటరీ పరిస్థితి నెలకొందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలావుండగా రంజాన్ పండుగకు సెలవులు ఇస్తారని తల్లిదండ్రులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సెక్రెటరీ స్పందించి విద్యార్థులకు సెలవులు ప్రకటించాలని అవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలుప్రక్రియను వేగవంతం చేయాలి

- ఆర్డీఓ వేణుమాధవ్

నవతెలంగాణ-నూతనకల్



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆర్డీఓ వేణుమాధవ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని గుండ్ల సింగారం, చిల్పకుంట్ల (పీఏసీఎస్) గ్రామాలలోని ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, తేమ శాతం 17 మించకుండా ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం తేమ శాతాన్ని మిషన్ ద్వారా పరిశీలించి చూశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలోని మమత బిన్నీ రైస్ మిల్ ను తనిఖీ చేసి సీఎంఆర్ దాన్యమును వెంటనే ఎఫ్‌సీఐకి తరలించాలని మిల్లు యజమానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీత, వ్యవసాయ అధికారి మురళిబాబు, ఏపీఎం కర్నాకర్, ఏఈఓ జానయ్య, ఆర్ఐ ప్రసాద్, కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కలకోట లావణ్యకు చందన బీఈడీ కళాశాల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఇటీవల ఆటో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఏనుబాముల గ్రామానికి చెందిన గురుకుల కళాశాల ఉపాధ్యాయురాలు కలకోట్ల లావణ్య హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో మృతి చెందిన విషయం విధితమే. లావణ్య మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే సూర్యాపేట చందన యజమాన్యం గోపగాని వెంకటనారాయణ, అధ్యాపక బృందం స్పందించి యాజమాన్యం తరపున రూ.10వేల ఆర్థికసాయాన్ని కళాశాల అధ్యాపకులు, బీఈడీ విద్యార్థులు రూ.40 వేలు మొత్తంగా రూ.50వేల నగదును మృతురాలు లావణ్య తల్లిదండ్రులు కలకోట్ల చంద్రయ్య నిర్మలకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చందన బీఈడీ కళాశాల ప్రధానాచార్యులు జి.శ్రవణ్‌కుమార్, విద్యాసంస్థల సలహాధికారి గుండా రమేష్, అధ్యాపకులు డి.రవికుమార్, ఎం.వీరయ్య సిబ్బంది సకినాల రమేష్ పాల్గొన్నారు.



తాగునీటిని పొదుపుగా వాడండి



- వార్డుల్లో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టండి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట

వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు శుద్ధి తాగునీరు అందించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణానికి 24 ఎంఎల్‌టీ తాగునీరందిస్తున్నామని, అలాగే మున్సిపాలిటీలో విలీనమైన జీపీలతో పాటు అన్ని వార్డులలో ఎక్కడకూడా నీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సోమవారం స్థానిక శాంతినగర్‌లోని మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అలాగే ఫ్లోమీటర్‌ను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పట్టణానికి ఇమాం ఎట, చంద్రుపట్ల నుండి వస్తున్న నీటిలభ్యత తదితర విషయాలను మున్సిపల్ సిబ్బందితో చర్చించారు. వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నీటిని పొదుపుగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. అన్ని నీటి ట్యాంక్ క్లోరినేషన్ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నీటిని టేస్ట్ చేసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఈఈ కృష్ణ ప్రసాద్, ఎంబీఈఈ అరుణాకర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మట్టి అక్రమ తవ్వకాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్, మఠంపల్లి మండలాల పరిధిలోని పలు చెరువులలో కొంతమంది దళారులు అనుమతులు లేకుండా గానే ఆక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నారని ఎన్నెస్పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భిక్షం అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నెస్పీ అధికారుల అనుమతితోనే చెరువుల మట్టిని తరలిస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మరి కొంతమంది చెరువుల మట్టిని ఇటుకబట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారన్నారు. గ్రామాలలో చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తూ చెరువుల శిఖం భూములనుమట్టితో పూడ్చి కొంతమంది ఆక్రమిస్తున్నారని, ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, బాధ్యులు, పెద్దలు కూడా చెరువులను కాపాడుకోవడానికి తమ వంతు సహకరించారన్నారు. ఆక్రమణదారులపై ఫిర్యాదు చేయాలన్నారు.



మిషన్‌భగీరథ నీటిసరఫరా పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని అర్వపల్లి ఆవాస గ్రామాలైన గోపాలపురం సీతారాంపురం గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా పై మిషన్ భగీరథ తుంగతుర్తిడీఈ గుండురావు, క్వాలిటీ కంట్రోల్ ఈఈ యాదయ్య, కాలనీ సందర్శించి కాలనీవాసులను మిషన్ భగీరథ నీరు సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డీఈలకు ఎన్నో సంవత్సరం నుండి మిషన్ భగీరథనీరు రావడంతో నీటి సమస్య తీరిందన్నారు. నీటి సమస్యను తీర్చాలని గోపాలపురం కాలనీ వాసులు తీర్చాలని అధికారులను కోరారు. ప్రతిరోజు గ్రామ పంచాయతీ సిబ్బంది నీటి సరఫరాపై, బ్లీచింగ్‌ఫౌడర్ చల్లడం, లీకేజీల సరి చేసే వివరాలను రిజిస్టర్‌లో తప్పనిసరిగా రాయాలన్నారు. ఆయన వెంట ఏఈ మహేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణి ఉన్నారు.



ఎన్నికల్లో భయం పోగొట్టడానికే పోలీస్ కవాతు

నవతెలంగాణ-తుంగతుర్తి

సూర్యాపేట ఎస్పీ ఆదేశానుసారం తుంగతుర్తి నియోజకవర్గంలో కేంద్రస్థాయి బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి డీజీఆర్ఎం డిగ్రీ కళాశాల వరకు అదేవిధంగా వెంపటి, కొత్తగూడెం గ్రామాలలో 50 మంది సీఏపీఎఫ్ సిబ్బందితో తుంగతుర్తి సీఐ శ్రీనివాస్‌నాయక్, ఎస్సై ఏడుకొండలు ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్టేషన్ సిబ్బంది సతీష్, రవి, విజయ్, నియాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోండి

- టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్

నవతెలంగాణ-తుంగతుర్తి

గ్రామీణప్రాంతాల్లో వలసలను అరికట్టి, ప్రజలకు పని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేస్తున్నదని, గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ కుంభం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, ఉపాధిపనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచి, కూలీలనమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఎండలు పెరిగిపోవడంతో ఉపాధి కూలీలు ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు తప్పకుండా తీసుకువెళ్లాలని అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి కూలీ రేటు రూ.300 వరకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ, సీనియర్ మేట్లు, ఉపాధికూలీలు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ప్రజలు ఉగాది పండుగను సుఖ సంతోషాల నడుమ కుటుంబ సమేతంగా జరుపుకోవాలని, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా అందరికి మంచి జరుగాలని కలెక్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉగాది పచ్చడిని సేవించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎల్సోజు నరేష్ నివాసానికి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. వారికి మండల అధ్యక్షుడు నరేష్ ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వారికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ముందస్తు ఉగాది పచ్చడిని సేవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కొత్త సంవత్సరంలో సీఎం రేవంత్‌రెడ్డి మరెన్నో అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తాం న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు గాదరబోయినన లింగయ్య పాల్గొన్నారు.

తెలంగాణ గురుకుల కళాశాలకు తేజ విద్యాలయ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సంస్థ ప్రతిష్టాత్మకంగా ఇంటర్‌తో పాటు ఐఐటీ జేఈఈ, నీట్ లాంటి ఉన్నత పరీక్షల శిక్షణ కోసం నిర్వహించిన ఎంపిక పరీక్ష సీఓఈలో తేజ విద్యాలయ (10)వ తరగతి విద్యార్థి యలక మిథున్‌సాయి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అత్యంత పోటీగల (40) సీట్లు మాత్రమే ఉన్న ఎంపీసీ గ్రూపులో సీటు సాధించడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు ఉచిత విద్య, వసతిని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల సంస్థ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా తేజ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావు, విద్యార్థి మిథున్‌సాయిని జ్ఞాపికతో అభినందించారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలపరిధిలోని నెమ్మికల్‌లో తమతో చదువుకున్న మిత్రుడు గుండాల లింగయ్య మృతి చెందడంతో 2001-2002 పదో తరగతి బ్యాచ్ కు చెందిన మిత్రులు సోమవారం రూ.43వేల ఆర్థికసాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



అన్యాక్రాంతమైన శ్రీరాములోరి గుడి

- భూస్వాముల స్వార్థానికి కనుమరుగైన విగ్రహాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రం తొండ గ్రామంలోని పురాతనమైన శ్రీరాముని గుడిలో భూస్వాముల స్వార్థానికి 20ఏండ్లుగా పూజలు నోచని శ్రీరాముడి విగ్రహాలు కనుమరుగయ్యాయి. అక్కడ భూములు 62 ఎకరాలు కాగా నేడు ఆ భూములు ఎక్కడ గవర్నమెంట్ ఆధీనంలోకి వెళ్తాయని కొంతమంది భూస్వాములు వారి భూకబ్జా దాహానికి గుడిని అభివృద్ధి చెందకుండా అక్కడ పూజలు జరగకుండా, 20ఏండ్లుగా పూజలు జరగకుండా చూస్తున్నారు. ఎక్కడ రాములోరి గుడిలో రోజు పూజలు కార్యక్రమాలు జరిగితే గుడి అభివృద్ధి చెంది పక్కన భూములు ఎక్కడ గవర్నమెంట్ దేవదాయ శాఖ వారి ఆధీనంలోకి వెళ్తాయోనని కొంతమంది భూస్వాములు అక్కడ ఉన్న భూమిని ఇతరులకు అమ్మేసి నేడు శ్రీరాముని గుడిని శిథిలావస్థలో ఉంచారు. శ్రీరాముని భూమి కబ్జా జరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తొండ గ్రామంలోని ప్రజలు శ్రీరాముని గుడి భూమి ఎంత ఉందని అడగగా కేవలం మూడు ఎకరాలు ఉన్నట్టు చూపిస్తున్నారు సర్వే నెంబర్ల వివరాలు 225లో 15 గుంటలు 226లో ఎకరం 19 గుంటలు, 227లో 30 గుంటలు, 233 లో 21 మాత్రమే ఉన్నదని మొత్తం మూడెకరాల ఆరు గుంటలే ఉందని చూపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దేవాదాయ శాఖ వారు మేలుకొని ఇక్కడ శ్రీరామునికి సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఎంత విస్తీర్ణంలో ఉన్నాయని సర్వేలు చేపించి భూస్వాములు ఆధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని గుడిని అభివృద్ధి చేసి శ్రీరామునికి రోజు పూజా కార్యక్రమలు అయ్యేటట్టుగా చొరవ తీసుకోవాలని గ్రామప్రజలు, యువత కోరుకుంటున్నారు.



బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన జూకంటి రవీందర్‌ని పట్టణంలో సోమవారం మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, గవర్నమెంట్ జీపీ కలిసి శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి కేశవరెడ్డి ,ఎస్ మల్లేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బండి రాజుల శంకర్‌కు సాహిత్య పురస్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బండి రాజుల శంకర్‌కు సాహిత్య పురస్కారం లభించింది. జిల్లా రచయితల సంఘం, యాదాద్రి భువనగిరి, భువన భారతి, భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు-2024లో భాగంగా ముఖ్య అతిథి, తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి చేతుల మీదుగా కవి, రచయిత శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ ఆదివారం రాత్రి సాహిత్య పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి భువన భారతి అధ్యక్షులు గడ్డం నర్సింహారెడ్డి అధ్యక్షత వహించగా మధుర కవి డా. కూరెళ్ల విఠలాచార్య, సాహితీవేత్తలు, కవులు, కళాకారులు ప్రసంగించారు.

ప్రచార వేదికలవుతున్న సోషల్ మీడియా

- ఎన్నికలు సమీపిస్తున్నా.. కనిపించని ప్రచారాలు
- ప్రచారానికి ఆసక్తి చూపని అభ్యర్థులు
- ముందంజలో సీపీఐ(ఎం)



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పార్లమెంటు ఎన్నికలు మరో 35 రోజుల్లో జరగనున్నాయి. అయితే ఆయా పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు మాత్రం ఎన్నికల ప్రచారాలు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి మినహాయిస్తే మరే పార్టీకి చెందిన అభ్యర్థి ప్రచారంలో కనిపించడం లేదు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు మాత్రం ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రులను నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులను దర్శించుకోవడానికే సరిపోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యక్ష ప్రచారం కంటే పరోక్ష ప్రచారంతో లబ్ధి పొందేందుకు ఆయా రాజకీయ పార్టీలు నూతన ఎత్తుగడలు వేస్తున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఆయా రాజకీయ పార్టీల సోషల్ మీడియాను వేదికగా ఉపయోగించుకుంటున్నాయి. నూటికి 80 శాతం మంది సోషల్ మీడియాను ఫాలో అవుతున్నట్లు సర్వేలు చెప్తుండడంతో రాజకీయ పార్టీ నేతలు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని గెలుపొందేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పోటీలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి సోషల్ మీడియా ఇన్చార్జిలను నియమించినట్లు తెలుస్తోంది. తమ పార్టీ అభ్యర్థికి ఓటు పరంగా ఉపయోగ పడుతదనుకుంటే చాలు ఆయా పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఇన్చార్జీలు వాట్సప్, యూట్యూబ్, ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్,ట్విట్టర్ వంటి తదితర గ్రూపుల్లో పోస్టింగులు పెడుతున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని ముఖ్య నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు అభ్యర్థుల గెలుపు బాధ్యతగా పనిచేయాలని పార్టీ అధిష్టానాలు చెబుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పటి వరకు బోనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడా సమావేశం నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేదనే చర్చ జరుగుతోంది. భువనగిరి పార్లమెంటు పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ జనగాం మినహాయిస్తే ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొందారు. ఎమ్మెల్యేలను దర్శించుకునే పనిలోనే ఆయన ఉన్నట్టు తెలుస్తుంది. బీఆర్ఎస్‌కు చెందిన క్యామ మల్లేష్ ఇబ్రహీంపట్నం, బోనగిరి నియోజకవర్గం తప్ప మరె క్కడ సబలు,సమావేశాలు,పరిచయ వేదికలు గాని పెట్టలేదని చర్చ జరుగుతుంది. బీజేపీకి చెందిన బూర నర్సయ్య గౌడ్ మొదట్లో అక్కడక్కడ సభలు సమావేశాలు పరిచయ వేదికలు నిర్వహించినప్పటికీ ఆ పార్టీ ఓటు బ్యాంకు పరంగా చూసినట్లయితే ప్రతికూల ఫలితాలు చవి చూడాల్సి వస్తుందనే చర్చ జరుగుతుంది.

ప్రచారంలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం)

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జాంహంగీర్ ఇప్పటికే భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆ పార్టీ ముఖ్య నాయకులు హాజరై గ్రామ మండల నియోజకవర్గాల వారీగా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి అభ్యర్థి గెలుపునకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే తమకే ఓట్లు అడిగే హక్కు ఉందన్నారు. నాయకుల పిలుపుని అందుకున్న క్షేత్రస్థాయి నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాల్లో నిమగ్నమై పనిచేస్తున్నారు.



తాగునీటి కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి అనితా రామచంద్రన్

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలని యదాద్రి భువనగిరి జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశించారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో గ్రామాలు, మున్సిపాలిటీలలో తాగు నీటి సరఫరాపై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్, ఎంపీడీవో అధికారులతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా సమీక్షించారు. అన్ని గ్రామాల్లో, వార్డులలో రోజు వారీగా తాగు నీరు సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి తాగునీరు వెళ్లాలని, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. వచ్చే రెండు నెలలు జాగ్రత్తగా ఉండాలని, ప్రజలకు తాగునీరు అందించడం మొదటి ప్రాధాన్యతగా అధికారులందరూ సమిష్టిగా పనిచేసి తాగునీటి సమస్యలను అధిగమించాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిరోజూ మానిటరింగ్ చేయాలని సూచించారు.

ఉపాధి హామీ పనుల సమీక్ష

అనంతరం జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె సమీక్షించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. వేసవి దృష్ట్యా పనుల వద్ద కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగునీటి వసతి, నీడ వసతి కల్పించాలని, క్షేత్రస్థాయిలో పంచాయితీ సెక్రటరీలు పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే జిల్లాలో త్రాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు ఏర్పాట్లతో యాక్షన్ ప్లాన్ ప్రకారం సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలో 421 గ్రామాలతో 726 హ్యాబిటేష్లు, 6 మున్సిపాలిటీలలో వేసవిలో మూడు సెగ్మెంట్ల ద్వారా ఆర్.డబ్ల్యూ.ఎస్. ద్వారా త్రాగునీటి సరఫరా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజనీరు కృష్ణయ్య, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, జిల్లా పంచాయితి అధికారి సునంద, మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్ కరుణాకర్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు రాష్ట్ర పంచాయితీరాజ్ కమీషనర్ అనితా రామచంద్రన్ యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సీపీఐ(ఎం) ఇన్‌చార్జ్‌ల నియామకం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం సీపీఐ(ఎం) ప్రత్యేకమైన ఇన్‌చార్జ్‌ల నియామకం చేసింది. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎండి జహంగీర్‌ని పార్టీ ప్రకటించినది. భువనగిరి పార్లమెంటు బాధ్యునిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఆయా శాసనస నియోజకవర్గాలకు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. భువనగిరి నియోజకవర్గం- పాలడుగు భాస్కర్, ఆలేరు నియోజకవర్గం- టి. సాగర్, నకిరేకల్ నియోజకవర్గం - జి. నాగయ్య, తుంగతుర్తి నియోజకవర్గం-మల్లు లక్ష్మీ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం- జాన్‌వెస్లీ, జనగామ నియోజకవర్గం-ఎండి. అబ్బాస్ మునుగోడు నియోజకవర్గం-జూలకంటి రంగారెడ్డి ఇన్చార్జిలను నియమించారు. వీరితోపాటు భువనగిరి నియోజకవర్గం కన్వీనర్‌గా కొండమడుగు నర్సింహ్మా, కో-కన్వీనర్ గా బట్టుపల్లి అనురాధ, ఆలేరు నియోజకవర్గం కన్వీనర్‌గా మంగ నరసింహులు, కోకన్వీనర్ మాటూరి బాలరాజులను నియమించారు. త్వరలోనే మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఇన్చార్జిలను శాఖ కార్యదర్శి తో కలిసి నియమించనున్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేకమైన ప్రజానాట్యమండలి కళాకారులతోపాటు, అభ్యర్థి వెంబడి ప్రత్యేకమైన కళాకారుల బృందము పర్యటించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు ఇప్పటికే సోషల్ మీడియా కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థుల కన్నా సిపిఎం సోషల్ మీడియా టీం మండలాలు వారిగా కమిటీలు వేశారు.

గొంగిడి మహేందర్ రెడ్డికి ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షునిగా అవార్డు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి సహకార రంగంలో చేసిన కృషికి గాను భారతదేశంలోని 500 మంది సహకార బ్యాంకు చైర్మన్‌లలో ఉత్తమ అధ్యక్షునిగా ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు అవార్డును అందచేశారు. ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ అన్ని రంగాలలో మాదిరిగా సహకార రంగంలో కూడా ఉత్తమ సేవలను అందించిన అధ్యక్షులకు నామినేషన్ తీసుకోగా అందులో గొంగిడి మహేందర్‌రెడ్డికి భారతదేశంలోని సహకార బ్యాంకులలో సుమారు 500 మంది సహకార బ్యాంకు చైర్మన్‌లలో సహకార రైతాంగానికి అందించిన ఉత్తమ సేవలకు గాను కేవలం ఆరుగురిని వారిలో పశ్చిమబెంగాల్ కేరళ మహారాష్ట్ర తమిళనాడు మరియు తెలంగాణ సహకార బ్యాంకుల అధ్యక్షులను ఎంపిక చేసి దానిలో ఒకరైన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి సోమవారం న్యూఢిల్లీలోని నేషనల్ సెమినార్ ఫర్ ఇండివిడ్ కాంట్రిబ్యూషన్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రజెంటేషన్ సరిమనిలో ఉత్తమ ఉత్తమ సహకార సంఘం అధ్యక్షునిగా అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడూతూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

పదవ తరగతి పేపర్ల వాల్యూయేషన్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని దివ్యబాల విద్యాలయం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష పేపర్ల వాల్యూయేషన్‌ను జిల్లా కలెక్టర్ హనుమంతు కె జండగే సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పొరపాటు లేకుండా సరైన విధంగా మూల్యాంకనం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు ప్రతినెల రూ.6 వేలు ఇవ్వాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత

నవతెలంగాణ-భువనగిరి



జిల్లాలో మానసిక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నెలకు రూ.6వేలు పెన్షన్ అందించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎంపీ ఆర్డీ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణంలోని ఏడోవార్డులో ఆమె పర్యటించారు. వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు అందించాలని కోరారు. ప్రతి వికలాంగుడికి అవసరమైన పరికరాలు అందించాలన్నారు ఇంటిదగ్గర కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పూర్తి సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలన్నారు. కదలలేని లేక ఆరోగ్యంగా లేని మానసిక శారీరక వికలాంగులకు ప్రత్యేక డాక్టర్లు నియమించి ప్రతినెల ఇంటి వద్దకే డాక్టర్లు వెళ్లి హెల్త్ చెకప్ చేయపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షురాలు రాదారం సునీత, గీత, పల్లెపాటి భాగ్యమ్మ, పి రాధిక, శ్రీకాంత్, పి సంతోష్ పాల్గొన్నారు.



పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారంటీలను ప్రకటించిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమన్నారు. విడతల వారిగా పథకాలను విడుదలచేసి అమలుచేస్తుందన్నారు. తాను ఎంపీగా ఐదేళ్లపాటు ఉండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్‌పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సామాన్యుడినైన తనకు అధిష్టానం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీపై బీజేపీ, బీఆర్ఎస్‌లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి హెల్ప్ లైన్

నవతెలంగాణ-భువనగిరి

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేందుకు భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం పట్టణ ప్రజలకు హెల్ప్ లైన్ సెంటర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు ఒక ప్రకటన విడుదల చేశారు ప్రస్తుతం భువనగిరి పురపాలక సంఘము పరిధిలోని అన్ని ప్రాంతాలలో త్రాగునీరు సరఫరా సక్రమంగా జరుగుతుందన్నారు. ప్రజలు నీటిని వృధా చెయ్యకుండా మెరుగైన రీతిలో వాడుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తిన నంబర్ 9398915335 కు ఫోన్ చేయగలరని మున్సిపల్ కమిషనర్ కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-అడ్డగూడూరు

వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలు మరియు ప్రయాణికుల దాహాన్ని తీర్చుటకు అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామ యువనాయకుడు, సామాజిక ఉద్యమకారుడు కమ్మంపాటి కుమార్ వారి తల్లిదండ్రులు కీ. శే. శ్రీమతి శ్రీ కమ్మంపాటి వీరమ్మ-యాదయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేసి, ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ పెద్దలు శీలం దుర్గయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించే నాకు వారికి సేవ చేయడానికి ఏ చిన్న అవకాశం దక్కినా నేను అదృష్టంగా భావిస్తాను అని తెలియజేశారు. కే.కే. టిమ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి , కుమార్ ను మరియు టీమ్ ను అభినందించారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బీబీనగర్

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా మండలంలోని లక్ష్మీదేవి గుడం గ్రామ పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమం గురుకులం సైనిక శిక్షణ మహిళా కళాశాల ఆవరణలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌తో పాటూ ఎన్‌సిసి క్యాడేట్స్, విద్యార్థులకు ఆరోగ్యం, శుభ్రత, పరిశుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సరోజ పాల్గొని అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా కోఆర్డినేటర్స్ మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను తమ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్స్ పక్రియ ప్రారంభం అయిందని కావున ఆసక్తి ఉన్న విద్యార్థునిలు ఏప్రిల్ 15 తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని వివరాలకు కాలేజీ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీస్ లో డాక్టర్ విజయలక్ష్మి ఎన్ సి సి ఇంచార్జ్ డాక్టర్ పుట్ట రూప, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం పట్టణంలోని ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తల సహకారంతో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు తో పాటు రాష్ట్రంలో 14 సీట్లు గెలుచుకుంటుందని తెలిపారు. ప్రజా సమస్యలు కాంగ్రెసు తోనే పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, నాయకులు పిట్టల బాలరాజు, స్వామి, బాలయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

నవతెలంగాణ భూదాన్ పోచంపల్లి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును పోరాడి సాధించిన సీపీఐ(ఎం)కు, చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్న మోడీ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యుండి.జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి యండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింట ప్రచారం నిర్వహించిన అనంతరం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడారు. మోడీ పాలనలో ప్రజల పైన పెద్ద ఎత్తున బారాలు మోపడ్డాయని నిత్యవసర వస్తువులను కొని తినే పరిస్థితిలో లేరని ఆవేదన వెలుబుచ్చారు. పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్రామీణ నిరుపేదలకు, మూసీ జల కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా గోదావరి నది జలాల కోసం సిపిఎం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని ఉద్యమించే, ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలిస్తేనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి అవుతుందని నర్సింహ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, అందేల జ్యోతి, గ్రామ శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి నాయకులు బాత్క బిక్షపతి, బందేల బాలమణి, పగిళ్ల గంగారెడ్డి కాంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చిన బీజేపీని ఓడించాలి



- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-భువనగిరి

కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చిన బీజేపీని ఓడించి కార్మికుల గొంతుగా నిలుస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్‌ను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. సోమవారం స్థానిక దుంపల మల్లారెడ్డిభవన్‌లో జిల్లా అద్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన సీఐటీయూ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలు-కార్మికుల కర్తవ్యాలు అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కు ముఖ్య వక్తగా రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్‌తో కలిసి హాజరై మాట్లాడారు. బీజేపీ నూతన లేబర్ చట్టాలను తీసుకువచ్చి కార్మికుల జీవితాలపై దాడి చేస్తూందన్నారు. నిత్యం కార్మికుల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న వామపక్ష పార్టీ సీపీఐ(ఎం)కు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అనేక కార్మిక ఉద్యమాలకు సారథ్యం వహించిన భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహంగీర్‌ను కార్మికులు అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర నాయకులు రఘు పాల్ గారు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గోరిగే సోములు, సిలివేరు రమాకూమరి, జిల్లా సహాయ కార్యదర్శులు బోడ ఉదయ భాగ్య ,మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్,సుబ్బూరి సత్యనారాయణ, మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పసమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం,పోతరాజు జహంగీర్ ర్ ఆదిమూలం నందీశ్వర్, మొరిగాడి రమేష్, బత్తుల దాసు, జిల్లా నాయకులు తూటి వెంకటేష్, సంగీరాజు, శ్రీనివాస్ రెడ్డి వివిధ రంగాల నుండి జిల్లా నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఎంపీపీగా పూస బాలమణి

- నూతన ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట



మండల ప్రజాపరిషత్ నూతన ఎంపీపీ ఎన్నిక కోసం సోమవారం పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరానికి చెందిన ఎంపీటీసీ పూస బాలమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నెల చివరి వారంలో గత ఎంపీపీ రాజీనామా పెట్టడంతో కాళీ ఏర్పడింది. దీంతో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎంపీడీవో భూక్య యాకుబ్ నాయక్ సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నూతన ఎంపీపీ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పూస బాలమణి బాలనరసింహ నూతన ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పూస బాలమణి ఆయన ప్రత్యేకంగా సత్కరించి, అభినందించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి జెపి గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు మాడూరి జ్యోతి రామచంద్రరావు, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, ఏనుగు పుష్పమ్మ వెంకటరెడ్డి, గోగు పద్మ సత్తయ్య, ఎండి రెహాన్, హర్షిని పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ వద్ద చామల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని దండుమల్కాపురం ఆందోల్ మైసమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిను చౌటుప్పల్ పట్టణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరిచయం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్ చౌటుప్పల్ కాంగ్రెస్ బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ తండు మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు, ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీశైల మల్లికార్జున స్వామిని వేడుకున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నదాన సత్రం వద్ద బీర్ల ఐలయ్య, అనిత దంపతుల చిత్రపటాన్ని బహుకరించారు. శాలువాతో ఘనంగా సన్మానించారు.

జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి



నల్గొండ కలెక్టరేట్:గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నర్సింగ్ బట్ల, పాతూరు, చెన్నుగూడెం గ్రామపంచాయతీ కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు సుమారు ఐదు నుంచి ఏడు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వేతనాలివ్వాలని , బిల్ కలెక్టర్లను, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని కార్మికులను కేటగిరి వారిగా కొనసాగించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చింతకింది భద్రయ్య, వడ్డేపల్లి యాదయ్య, ఆకారపు చిన్న, ఆకారపు ఎల్లయ్య ఎడ్ల మల్లయ్య, వరికుప్పల పాండు, పుట్ట రాంబాబు, మర్రి శంకర్ అంజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం,పట్టిక పట్టివేత



నవతెలంగాణ-మద్దిరాల,తుంగతుర్తి

భారీమొత్తంలో నల్లబెల్లం,పట్టిక, నాటుసారా, పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసిన సంఘటన మండల పరిధిలోని మామిండ్ల మడవ గ్రామంలో చోటు చేసుకుంది. తుంగతూర్తి ఎక్సైజ్ ఎస్సై మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. తమకు అందిన సమాచారం ప్రకారం మామిండ్లమడవ గ్రామ శివారులో నాటుసారా తయారు చేసే నల్లబెల్లం, పట్టిక రవాణా చేస్తున్న సమాచారం మేరకు నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేష్,మల్లేష్,గోపాల్‌రావుతో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన షేక్ సైదులు,శివకుమార్ లు అక్రమంగా బోలోరో వాహనం, అప్పి ఆటోలో 31 క్వింటా 50 కేజీల నల్లబెల్లం 15 కేజీలపట్టికను 20 లీటర్ల నాటుసారా పట్టుకున్నారు. వాహనాలను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు.



ఎన్నికల హామీగానే... డిండి ఎత్తిపోతల పథకం

- గెలిపించండి పూర్తి చేసే వరకు పోరాడుతా : సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ .జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు, దేవరకొండ, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి అచ్చంపేట నియోజకవర్గాల ప్రజలకు సాగు తాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన డిండి ఎత్తిపోతల పథకం ఎన్నికల హామీగానే మిగిలి పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో డిండి ప్రాజెక్ట్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. అప్పటినుంచి అనేక పర్యాయాలు శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఎన్నికల్లోను ఆయా పార్టీలు ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని వాగ్దానాలు ఇవ్వటం మర్చిపోవటం పరిపాటుగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏండ్లు గడుస్తున్నా ఈ ప్రాజెక్టుకు నీళ్ల ఎక్కడినుండి తేవాలనే విషయంలో పాలకులకు స్పష్టత లేదు. శ్రీశైలం సొరంగ మార్గం అంటూ కొంతకాలం, పాకాల- జూరాల అంటూ మరికొంత కాలం. పాలమూరు-రంగారెడ్డి అంటూ ఇంకొంత కాలం, నార్లాపూర్, ఏదుల, ఉల్పార బ్యారేజీ, గోదావరి, కృష్ణా నదుల నీళ్ల అంటూ ఐదు జీవోలు,ఏడుసార్లు సర్వేలు చేసి రూ.1200 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారు. ప్రాజెక్టు డీపీఆర్ మారిందే తప్ప ఈ ప్రాజెక్టుకు చుక్క నీరు రాలేదు. కరువుతో అల్లాడుతున్న ఫ్లోరైడ్ ప్రాంత ప్రజల ఆత్మఘోష పాలకులకు పట్టడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. డిండి ప్రాజెక్టు కట్టమీద కూర్చి వేసుకొని కూర్చుని పూర్తి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల భ్రమల ప్రాజెక్టుగానే మిగిలిపోనుందా అనే సందేశం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరైడ్‌లో బాధపడుతున్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు అచ్చంపేట, కల్వకుర్తి, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు కలిపి మొత్తం 19 మండలాలకు చెందిన 3.41 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీరు అందించేందుకు రూ.4 వేల కోట్లతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి డిండి ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. డిండి నుండి ఎగువ డిండికి నీటిని తీసుకుపోవడానికి 2007లో జీవో నెం.159ని జారీ చేశారు. సర్వే చేసేందుకు రూ.12 కోట్లు కేటాయించారు. 2014లో జూరాల పాకాల ప్రాజెక్టు ద్వారా నీళు ఇస్తామని జీవో నెం.70ని జారీ చేశారు. సర్వే కోసం రూ.3.03



కోట్లు ఖర్చు చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా నీళ్ల రావని పనులు అలసత్వం అవుతాయని ఎత్తిపోతల ద్వారా నీళ్ల వస్తాయంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం 2016లో జీవో నెం.81ని తీసుకొచ్చింది. సర్వే కోసం రూ.6 కోట్లు ఖర్చు చేశారు. ఇదే సంవత్సరం పాలమూరు-రంగారెడ్డి ద్వారా నీళ్ల తెస్తామంటూ మరో జీవో నెం.86 ను తీసుకొచ్చారు. సర్వే కోసం అని మరో రూ.25 కోట్లు ఖర్చు చేశారు. సర్వే పనుల్లో స్పష్టత లేదని సాకుతో ఇదే జీవో నెం.806కు అనుసంధానంగా చేసిన సర్వేలో ఉల్పర ప్రాంతం, ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకురావాలని ప్రతిపాదన చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2018లో రూ.170 లక్షలు ఖర్చు చేశారు. డిండి ప్రాజెక్టు విస్తరణలో భాగంగా రాచకొండకు నీటిని తీసుకు రావడానికి 2018 లో జీవో నెం.496 ను తెచ్చారు. సర్వే కోసమని రూ.25 కోట్లు ఖర్చు చేశారు. ఇంతలోనే పాలమూరు-రంగారెడ్డి పోతల పథకం ద్వారా 2టీఎంసీల నీటిని కాకుండా ఒక టీఎంసీకి కుదించారు. ఈ ప్రాజెక్టుకు ఎక్కడ నుండి నీటిని తీసుకురావాలన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉంటే ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నీటి సామర్థ్యాన్ని 44 క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచి శ్రీశైలం నుంచి రోజుకు 2టీఎంసీల నీటిని 30 రోజులపాటు దిగువ రాయలసీమ నుంచి ఎత్తిపోతలకు తీసుక పోయేందుకు జీవో నెం.23ని తీసుకొచ్చారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలతో పాటు దక్షిణ తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారే పరిస్థితి నెలకొంది. వ్యతిరేకించాల్సిన తెలంగాణ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు డిండి ప్రాజెక్టు ఉత్తిపోతల ప్రాజెక్టుగానే మిగిలిపోనుందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైంది: సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండీ.జహంగీర్

చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్లనే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుతో పాటు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, ఉదయ సముద్రం, బస్వాపురం, గంధమల్ల వంటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రాజెక్టల నిర్మాణం పూర్తి అయ్యేవరకు వరకు ప్రభుత్వంపై ప్రజల పక్షాన పోరాడుతా. ఈ ప్రాంతం నుంచి గతంలో గెలుపొందిన ఎంపీలు బూర నర్సయ్య గౌడ్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఈ



ప్రాజెక్టుల గురించి అవగాహన లేక చట్టసభల్లో మాట్లాడలేదు. చట్టసభల్లో ప్రజల పక్షాన పోరాడే వామపక్ష నాయకులు లేకపోతే ప్రజా సమస్యలు పరిష్కారం కావని ప్రజలు గమనించాలి. పోరాడే వారిని గెలిపించాలి. గతంలో ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన ఎంపీలకు వ్యాపారాలు, వ్యాపకాలు తప్ప ప్రజా సమస్యలు పట్టలేదు. ప్రజలు కల్పించిన పదవులను అడ్డం పెట్టుకొని రాజభోగాలు అనుభవించారు. పేదోడిని గెలిపిస్తే పేదల సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. ధనవంతులను గెలిపిస్తే తాము మరింత ధనవంతులు ఎలా అవ్వాలనే ఆలోచనతో పని చేస్తారు. ప్రజల ఆలోచించి ఓటెయ్యాలి.

కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా కరువే

- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 2014కి ముందు ఉన్న దుర్భర పరిస్థితులు వచ్చాయని నల్గొండ జిల్లా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఎక్కడ చూసినా కరువు తాండవిస్తోందని ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వమని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ నుంచి స్పందన లేదని ఘాటు విమర్శలు చేశారు. అన్నదాతలు వ్యవసాయాన్ని నమ్ముకుంటే అప్పులపాలయ్యారని చెప్పారు. కేసులు, చేరికలు, రాజకీయాలు తప్ప కాంగ్రెస్‌కు ఒక్క మంచి మాట రావడం లేదన్నారు. చేనేతల ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి నల్గొండ యాదాద్రిభువనగిరి జిల్లాల బీఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు రమావట్ రవీంద్ర కుమార్ కంచర్ల రమకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బూడిద బిక్షమయ్య గౌడ్ గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం చౌటుప్పల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ నారాయణపురం చౌటుప్పల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఛారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లిమ్‌లకు ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకులను రాజగోపాల్‌రెడ్డి పంపిణీచేశారు. ఎస్.లింగోటం గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు బీరువాలు అందజేశారు. పట్టణకేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన గజ్జెల శివ కొద్ది రోజుల క్రితం మరణించాడు. ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 50వేల రూపాయలను శివ కుటుంబానికి అందజేశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, లయన్స్ క్లబ్ కోశాధికారి గోశిక కరుణాకర్, డైరెక్టర్లు మొగుదాల రమేశ్‌గౌడ్, కట్కం ప్రశాంత్, నాంపల్లి రమేశ్, కాసుల వెంకటేశంగౌడ్, ఉప్పు అంజనేయులు, బొబ్బిళ్ల మురళి, పోలోజు శ్రీనివాస్‌చారి, చింతల తిరుమల్‌రెడ్డి, ఎమ్‌డి.అత్తార్‌పాషా, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ దేప అనిల్, కామిశెట్టి భాస్కర్, చంద్రశేఖర్, డాక్టర్ ప్రియాంకసుధీర్‌కుమార్, సూరోజు సత్యనారాయణ, పోలోజు రాజుచారి, సిలివేరు మంగయ్య, రఘు, డాక్టర్ వేముల నర్సింహా పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ రెండూ ప్రమాదమే

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-రామన్నపేట

బీఆర్ఎస్, బీజేపీ రెంటూ ప్రమాకరమైన పార్టీలేనని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని జెపి గార్డెన్ లో నూతనంగా ఎన్నికైన ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఎంపీటీసీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టగానే అవిశ్వాసాన్ని ఎదుర్కోనే సత్తాలేక బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ రాజీనామా పెట్టి పారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కూతురు కవిత జైల్లో ఉంటే బీజేపీ పార్టీని, మోడీని తిట్టకుండా, విమర్శించకుండా కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని, దీంతో బిజెపితో టిఆర్ఎస్ పార్టీకి లోపాయికారి ఒప్పందం ఉందని స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పూస బాలమణి, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నార్ మార్క్స్ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, నాయకులు జినుకల ప్రభాకర్, గంగూల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, పున్న రమేష్, సిరిగిరెడ్డి నర్శిరెడ్డి, ఎంపిటిసిలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాదూరి జ్యోతి, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, ఎండి రెహాన్, నాయకులు తాటిపాముల శేఖర్ గౌడ్, ఆకవరపు మధుబాబు, గోదాసు పృథ్వీరాజ్, జెల్ల వెంకటేష్, ఎండి అక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని 30, 41 వ వార్డులకు చెందిన 80 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించారన్నారు. అంతకుముందు 41వ వార్డు నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాగార్జున గౌడ్, మహేష్ అలియాస్ కోటి, వెంకటేష్,శరత్, గురువేందర్, హనీఫ్,సంకీర్తన్ రెడ్డి, అరుణ్, అఖిల్, వినీత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ అసెంబ్లీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, జూలకంటి సైదిరెడ్డి, మామిడి కార్తీక్, సిద్దు పాల్గొన్నారు.

ప్రజల మనిషి జహంగీర్‌ను గెలిపిద్దాం



నవతెలంగాణ-భువనగిరి

ప్రజా ఉద్యమ నాయకుడు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ విజ్ఞప్తి చేశారు. సోమవారం భువనగిరి మండలం నందనం సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశానికి దయ్యాల నరసింహ పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లద్దియ రాజు ,సింగిరెడ్డి భూపాల్ రెడ్డి ,కొల్లూరు సిద్దిరాజు, కొల్లూరు లచ్చిరెడ్డి , కొల్లూరు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించి, మచ్చలేని నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ.. ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్, మహాలక్ష్మి రైస్ మిల్ ప్రాంతంలోనీ కాలనీవాసులతో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ఓటు వేసి అవకాశవాద రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. ఈ ఎన్నికలలో జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించి, విప్లవాల ముద్దుబిడ్డను పార్లమెంటుకు పంపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కాసుల నరేష్ ,చేన్నరాజేష్, గజ్జల నరసింహులు, మొగిలి పాక కృష్ణ, చింతల నాగరాజు, ఎర్ర రాజు, దండు నాగరాజు, కూరెళ్ళ రవి, బిక్షపతి, కంసాని రాజు, మొగిలి పాక నరసింహులు, ముక్క శంకర్, ఎర్ర పోచమ్మ ముక్క దీవెన, ముక్క విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకోరల్లో గణపవరం ఊరచెరువు



- చెరువుకు వచ్చే కాలువలను మట్టి పోసి ఆక్రమించిన వైనం
- చెరువు కబ్జా చేస్తున్నారని మత్స్యకారులు ఆందోళన
- పట్టించుకోనీ అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామ ఊర చెరువును కొంతమంది మట్టి పోసి ఆక్రమిస్తున్నారు. వేసవికాలం కావడంతో చెరువు చుట్టుపక్కల పొలాలు గల గ్రామస్తులు చెరువులో మట్టి పోసి తమ పొలాల విస్తీర్ణాన్ని పెంచుకుంటున్నారు.చెరువును జేసీబీ సహాయంతో లోతుగా తవ్వుతూ ఆ మట్టిని చెరువు చివరి అంచులను కలుపుకుంటూ ఆక్రమిస్తున్నారు. దీంతో గ్రామంలోని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో 309 సర్వే నెంబర్‌లో 110 ఎకరాల చెరువు విస్తీర్ణం ఉండాలి. చెరువు చుట్టూరా ఆక్రమిస్తూ ప్రస్తుతం 60 ఎకరాలు కూడా ఉండే పరిస్థితి లేదు అని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరువును ఆక్రమిస్తే గ్రామంలో భూగర్భ జలం తగ్గుతుందని చివరికి తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందంటున్నారు. తాము చేపలను చెరువులో పెంచుకొని జీవిస్తామని ఈ విధంగా లోతుగా చెరువులలో గుంతలు తోవడం వలన మా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.చెరువులను ఈ విధంగా ఆక్రమించడం వలన చెరువు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోతుందని పేర్కొంటున్నారు.చెరువుకు నీరొచ్చే కాలువలను సైతం మట్టి పోసి ఆక్రమించారన్నారు.ఈ విధంగా ఆక్రమించడం వలన చెరువులోకి నీరు ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు.అంతేగాకుండా చెరువు మట్టిని పొలంలోకి తోలడం వలన పంట అధిక దిగుబడి వస్తుందని రెవెన్యూ అధికారులు తోలుకోవచ్చని తెలుపుతున్నారు.దీనిని అదునుగా చేసుకొని కొంతమంది చెరువుశిఖం భూములకు చెరువు మట్టిని తోలి చెరువు శిఖం భూమి ఎత్తు పెంచుకుంటున్నారన్నారు.అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని వాపోయారు.నియోజకవర్గంలో చెరువులు దాదాపుగా కబ్జాకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువును సర్వే చేసి ఆక్రమణకు గురైన చెరువును యథాస్థితికి తీసుకురావాలని గ్రామస్తులు, మత్స్యకారులు కోరుతున్నారు.

ఉపాధి హామీలో ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను అమలు చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు



నవతెలంగాణ- కేతపల్లి

ఉపాధి హామీలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కూలి రూ.300 వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జా చిన్న వెంకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే వెంటనే ఉపాధి హామీ పనుల్లో పనిచేసిన కూలీలకు రోజు కూలి రూ.300 ం పడే విధంగా చర్యలు చేపడతామని చెప్పారు అన్నారు .ఏప్రిల్ 1 నుండి అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన, ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు నూరు నుండి 150 రూపాయల వరకు మాత్రమే పడుతున్నట్లు తెలిపారు.ఎండలో పనిచేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు పనిచేసే చోట కల్పించడం లేదని నీడ నీరు, పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య పలువురు కూలీలు, నాయకులు ఉన్నారు.

ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నాగారం

ఇటీవలే సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఆటో లారీని ఢీకొన్న ప్రమాదంలో నాగారం మండల పరిధి .లోని పసునూరు గ్రామానికి చెందిన గొలుసు వేదాస్విని గొలుసు సంధ్య, గొలుసు మోక్షిత్, కొమ్ము సువర్ణ గాయపడి హైదరాబాదు లోని ఆరంజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు బాధితులను పరామర్శించారు.వారి ఆరోగ్యపరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించారు.అనంతరం వారి చికిత్స నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట నాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కావలి మల్లయ్య ఆశయాలు సాధిద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



అమరుల త్యాగం వృథా కావని, కావలి మల్లయ్య ఆశయసాధన కోసం పోరాటాలు నిర్వహిద్దా మని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం కనగల్ మండలంలోని కురంపల్లి మాజీ సర్పంచ్ కావలి మల్లయ్య భౌతికకాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి జోహార్లు అర్పించి మాట్లాడారు. కావలి మల్లయ్య దున్నేవాడికే భూమి కావాలని కూలి పోరాటాలు నిర్వహించారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కూలీ రేట్లు పెంచాలని, నిత్యం ఎర్రజెండా నాయకత్వాన పేద ప్రజల సమస్యలపై పోరాటాల నిర్వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని , గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. మల్లయ్య ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, కురంపల్లి గ్రామ కార్యదర్శి పెరికలింగయ్య, దోటి ప రమేష్ ,కట్ట యాదయ్య, లింగయ్య, లచ్చయ్య ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్లు,ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ -త్రిపురారం

మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు విద్యా చారిటబుల్ ట్రస్ట్ హైద్రాబాద్ అధ్వర్యంలో సోమవారం స్టడీ చైర్లు,ప్యాడ్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆ ట్రస్ట్ చైర్మెన్ విద్యాసాగర్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి విద్యార్థులు చదువుకునే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇంటి దగ్గర అనువుగా వుండేందుకు స్టడీ చైర్లు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులురమేష్, ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాద్యాయులు గోపి,సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ,సైదులు, మక్ల, నర్సింహాస్వామి, మాలోత్ దశరథ్ నాయక్,శ్రీదేవి,శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరి, తిర్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ సంక్షేమ శాఖ,హైదరాబాద్ వారు యూపీఎస్‌సీ, సీఎస్ఎటి పరీక్ష కోసం 2024 -25 విద్యా సంవత్సరంలో వందమంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణను నిర్వహిస్తోందని జిల్లా మైనారిట సంక్షేమశాఖ అధికారి కె.జగదీశ్వర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళాఅభ్యర్థులకు 33.33 శాతం సీట్లు అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించినట్టు తెలిపారు.స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి,ప్రవేశం పూర్తిగా మెరిట్‌ప్రాతిపదికన ఉందన్నారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశంకోసం రాష్ట్రంలో అన్నీ జిల్లాలలో సాధారణ ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.దరఖాస్తుల చివరితేది ఈ నెల నుండి 22 వరకు పొడిగించారన్నారు.

శ్రీ క్రోధి'లో అన్నిరంగాల్లోనూ శుభాలు కలగాలి

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ క్రోధనామ సంవత్సరంలో అందరికీ అన్నీ శుభాలు జరగాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీ శ్‌రెడ్డి ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధ నామసంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆయన ఆశించారు.తెలుగు నూతనసంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని కోరారు.అలాగే సకల వృత్తులవారు ఆనందంగా ఉండాలని, పల్లెలు, పట్టణాల్లో ప్రతి ఇండ్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

పట్టణ ప్రజల దాహార్తి కేకలు

- నడి ఎండలో నీటి కోసం పాట్లు
- అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు
- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణంలో పలు వార్డుల్లో నీటి సమస్యలు తీవ్రమయ్యాయి. పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీ, కతాల్‌గూడలో తాగునీటి కష్టాలు అధికంగా కనిపిస్తున్నాయి. చుక్క నీటి కోసం రోజంతా ఎదురుచూడాల్సిన పరిస్థితి. గత రెండు నెలలుగా కాలనీవాసులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. నీటి సమస్య తలెత్తకుండా అధికారులు చేపడుతున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి. అర్బన్ కాలనీలో సుమారు 1000 మంది జనాభా ఉంటుంది. అక్కడ కాలనీవాసుల నీటి సౌకర్యార్థం ఆరు బోర్లు ఉండేవి. భూగర్భ జలాలు అడుగంటి అందులో కొన్ని బోర్లు ఎండిపోయాయి. మరికొన్ని నీరు రావడం తగ్గాయి. అవే కాకుండా గత ఎన్నికల ముందు అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వేయించిన బోరు కూడా భూగర్భ జలాలు తగ్గడంతో నీరు రావడం తగ్గింది. దీంతో కాలనీలో నీటి సమస్య తీవ్రతరమైంది. ఇదే విషయాన్ని మున్సిపల్ శాఖ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు వాపోతున్నారు. సాధారణ రోజులలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక పండగలు వచ్చినప్పుడు మా బాధ ఎవరికి చెప్పుకోవాలంటు ఆవేదన చెందుతున్నారు. నీటి ట్యాంకర్లు రావడంలేదని, నాలుగు రోజులకు ఒకసారి అది కూడా కాసేపు మాత్రమే నీటిని వదులుతున్నారని ఆరోపిస్తున్నారు. నాలుగు రోజులకు ఒకసారి వచ్చే నీరు దేనికి సరిపోవటం లేదని ఆవేదన చెందుతున్నారు. సోమవారం నీటి ట్యాంకర్ కోసం కాలనీవాసులో ఖాళీ బిందెలతో ఎర్రటి ఎండని కూడా లెక్క చేయకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూశారు. అయినా ట్యాంకర్ రాకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్బన్ కాలనీ ప్రజలను ఏ ప్రజా ప్రతినిధి పట్టించుకోవడంలేదని, మున్సిపల్ అధికారులైతే కనీసం లెక్కచేయడం లేదని, ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ కూడా ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా.. జిల్లా కేంద్రంలో అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడే సమస్య ఇలా ఉంటే వచ్చే రెండు నెలల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారుల స్పందించి కాలనీలో బోర్లు వేయించాలని, నీటిని రోజు తప్పి రోజు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ మరొక విశేషమేంటంటే అర్బన్ కాలనీలో పరిస్థితి ఇలా ఉంటే వినాయక హౌసింగ్ బోర్డ్ కాలనీలో ని ప్రజలకు ఇప్పటివరకు సాగర్ జలాలు సరఫరా కాకపోవడం గమనార్హం.

రోజువిడిచిన రోజు మంచినీరు ఇవ్వాలి

దండెంపల్లి సరోజ



అర్బన్ కాలనీలో మంచినీటి కోసం గత రెండు నెలలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. భూగర్భ జలాలు తగ్గి బోర్లు నుండి నీరు రాకపోవడం ఒక సమస్య అయితే సరఫరా చేసే విధానంలో కార్మికుల లోపం కూడా కొంత ఉంది. మున్సిపల్ ట్యాంకర్లు వచ్చినా, నీరు అసలే రాని ప్రాంతాలకు కాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు జహంగీర్ ఉగాది శుభాకాంక్షలు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి, క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని కోరుకుంటూ సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది నుండి కాలచక్రం తిరిగి మొదలౌతుందన్నారు. చెట్లు చిగురిస్తూ ప్రకృతిలో నూతనోత్తేజం నెలకొంటుందన్నారు. వ్యవసాయ పనులను రైతన్నలు ఉగాది నుండే ప్రారంభిస్తారన్నారు. అందువల్ల ఉగాదిని వ్యవసాయ నామ సంవత్సరంగా పిలుచుకోవడం ప్రత్యేకతని తెలిపారు. వీరితోపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది శుభాకాంక్షలుభువనగిరి నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఉగాది శుభాకాంక్షలు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ తెలిపారు

అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2లక్షలు ఇవ్వాలి

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2లక్షలు ఇవ్వాలని, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే సర్క్యులర్ 1334 వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి , అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యథావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చిందన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్క్యులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని , 65 సంవత్సరాలు నిండిన టీచర్లు, ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందని అన్నారు.

వైద్యం వికటించి పసికందు మృతి

నవతెలంగాణ-హాలియా

వైద్యం వికటించి పసికందు మృతిచెందిన సంఘటన మున్సిపాలిటీలోని తరిష్ బాబు పిల్లల ఆసుపత్రిలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. తిరుమలగిరి సాగర్ మండలం జాల్తాండ గ్రామానికి చెందిన జటావత్ రవీందర్, అఖిల దంపతుల రెండవ సంతానమైన 50రోజుల పసికందు మగ బిడ్డను హాస్పిటల్ కు వచ్చారు. డాక్టర్‌కు చూపించుకోని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో వైద్యం వికటించి పసికందు మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మృతుని బంధువులు హాస్పిటల్ ముందు ఆందోళన చేపట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్నారు.

బసవయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ కి చెందిన ఎరుకల బసవయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఉగాది పండుగ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం పాఠశాల విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి,తెలుగు సంవత్సరం, నెలలగురించి, తిథి, వార, నక్షత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సాయిరాం, నరసింహ, మురుసు మల్లేశం, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాశిక శ్రీరాములు తండ్రి రాశిక చిన్న మల్లయ్య ఇటీవల మృతిచెందాడు. సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిలా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పూల వెంకటయ్య, మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి, గజ్జల శివారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఏరెడ్ల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లపు శివ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు మారేపాకుల అంజనేయులు, పెందోట రాజు, తదితరులు పాల్గొన్నారు.

వండర్‌కిడ్ యమా యువరాజ్

- జాతీయ పతాకాలను చూసి దేశాల వాటి రాజధానుల పేర్లు చెప్పిన సూర్యాపేట చిచ్చరపిడుగు
- క్యూబ్ విలువలను టకాటక చెప్పేసిన బాల మేధావి

నవతెలంగాణ-సూర్యాపేట



పువ్వు పుట్టగానే పరిమళిస్తుందంటారు. కొందరు చిన్నారులు చిన్ననాటి నుంచే తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ ఇతరులను ఆకట్టుకుంటారు.అపారమైన జ్ఞాపకశక్తిని కలిగి ఉంటారు.తమ మేధాశక్తితో అబ్బురపరిచే విన్యాసాలు చేస్తుంటారు. విజ్ఞానశాస్త్రంలో అడుగిడుతూ తమ చిన్నారి మెదళ్లకు పదునుపెడుతూ అవార్డులు పొందుతుంటారు.అలాంటి కోవలోకే చెందుతాడు సూర్యాపేటకు చెందిన యమా యువరాజ్.స్థానిక ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారి యువరాజ్ చెపుతున్న సమాధానాలను చూసి అక్కడికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యానికి లోనయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు కూడా బెరుకు, భయానికి లోనవకుండా ప్రశ్న విన్న వెంటనే సమాధానాలు బాలమేధావి బుర్రలో నుంచి బుల్లెట్ల లాగా దూసుకు రావడంతో సంభ్రమాశ్చర్యాలతో పాటు హర్షధ్వానాలు, కరతాలధ్వనులు మిన్నంటాయి.ఎమ్మెస్సార్ కిడ్స్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న యమ యువరాజ్ ఎనిమిదేండ్ల వయస్సులోనే తన తోటి విద్యార్థులను ఉపాధ్యాయులను 'యమహా' అనిపించేలా ఎమ్మెస్సార్ సెంట్రల్ పాఠశాలలో నిర్వహించిన ఈవెంట్‌లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు.తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు.తనకు విద్య నేర్పిన గురువుల ఆశీస్సులు పొందాడు.తన కన్నవారి ఆశలు ఆశయాలకు సజీవరూపంగా మారి ప్రత్యక్ష విజేతగా నిలిచి గెలిచాడు.అజాతశత్రువుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మానవత్వం గల వ్యక్తిగా సూర్యాపేటలో తనకంటూ ఒక ప్రత్యేకస్థానాన్ని పొందిన తన తాత ప్రముఖ వ్యాపారవేత్త, సుమన్ మెడికల్ షాప్ యజమాని యమా ప్రభాకర్, నాయనమ్మ పుష్పలత, తాతయ్య, అమ్మమ్మ చకిలీల నాగరాజు, అలివేణి లతో పాటు తన కన్న తల్లిదండ్రులు యమ ప్రమోద్, దీప్తి లు కన్న కలలను నిజం చేస్తూ చిన్న వయసులోనే తన మేధాతనాన్ని యమా యువరాజ్ నిరూపించుకుంటున్నాడు. విద్యా రంగంలో చిన్నతనంలోనే తన ప్రతిభను ప్రదర్శించి నిజంగా 'యువరాజు' అనిపించుకున్న యమా యువరాజ్ భవిష్యత్‌లో మరిన్ని కీర్తిప్రతిష్టలు సంపాదించాలని, మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి పెద్దలు, విద్యావంతుల ఆశీస్సులు, అభిమానం సంపాదించుకోవాలని, ఈ సందర్భంగా ప్రతివారు చిన్నారి యువరాజుకు అభినందనలు, ఆశీస్సులు అందించారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండలంలోని వంగపల్లిలో సోమవారం రాష్ట్ర పంచాయితీరాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. చెరువు పూడికతీత పనులు నిర్వహిస్తున్న కూలీలతో ఆమె మాట్లాడారు. వారికి అందుతున్న వేతన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూలీలకు సరైన వేతనాలు వచ్చేలా చూడాలని, వేసవి దృష్ట్యా వారితో ఉదయమే పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో నీడ, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మురళి, డిఆర్‌డిఓ కృష్ణన్, అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, ఏపిడి శ్యామల, ఎంపీడీవో కోట నవీన్ కుమార్, ఏపీవో బాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది వచ్చినా.. వికసించని వేప పూత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉగాది పర్వదినం అంటేనే చేదు తీపి వగరు షడ్రుసులతో వేప పూత బెల్లం పానకం తెలుగు ప్రజలు చేస్తారు. ఆలేరు మండలం, పట్టణంలో ఉగాది పర్వదినానికి వేపపూత కనిపించడం లేదు. ఏ చెట్టు చూసిన పూత లేకుండా దర్శనమిస్తుంది. వేప పూతతో ఉగాది పచ్చడి చేయడం తెలుగు ప్రజల ఆనవాయితీ ,ఆలేరు నియోజకవర్గ, మండల వ్యాప్తంగా వేప పూత చిగురించనేలేదు. వేప పూతలో అనేక ప్రయోజనాలు దాగున్నాయి. ఆరోగ్య ప్రాధాయని వేప పూత అంటారు. వేప చెట్టుకు ఇటీవల కాలంలో విశ్వ వ్యాధులు సంక్రమించడంతో వేప పూత లేకుండా, వేప చెట్లు ఆకులు లేకుండా ఎండిపోయాయి. పూత లేకుండానే వేప చెట్లు దర్శనమిస్తున్నాయి. మార్చి, ఏప్రిల్‌లో వేపచెట్లు చిగురించినప్పటికీ ఉగాదికి వేపపూత లేకుండానే ఉగాది పండుగ ప్రజలు నిర్వహించనున్నారు.

సమీకృత మార్కెట్‌ను త్వరితగతిన నిర్మించాలి

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలో అర్ధాంతరంగా ఆగిపోయిన కూరగాయల మాంస విక్రయ మార్కెట్ను త్వరత్గా తిను నిర్మించి చిరు వ్యాపారులను ఆదుకోకపోతే ప్రత్యక్ష పోరాటాన్ని నిర్వహిస్తామని ప్రజా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఉన్న సమీకృత మార్కెట్ ను పరిశీలించి మాట్లాడారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను నేలమట్టం చేసి సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని



ప్రారంభించి ఏళ్లు గడుస్తున్న అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. ఈ పనులను 15 రోజులలో ప్రారంభించి పనులు పూర్తికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పిఆర్పీఎస్ నాయకులు పెరుమాండ్ల నాగరాజు, ఎకాలి శ్రీనివాస్ ముదిరాజ్, కొండ నాగరాజు గౌడ్, టంగుటూరి రమేష్, నూకల నాగరాజు యాదవ్, మైనం నరేష్ పాల్గొన్నారు.

వృద్ధుడు మృతి

నవతెలంగాణ-మునగాల



మండలంలోని ముకుందాపురం సమీ పంలో 65జాతీయ రహ దారి పక్కన విజయ వాడకు చెందిన దుగ్గినేని రాంబాబు(60) ఒంటిపై గాయాలై స్పృహ తప్పి వున్నాడు. అపస్మారకస్థితిలో రోడ్డు వెంటపడి వున్న వ్యక్తిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై అంజిరెడ్డి సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు. మృతుడు వ్యక్తిగత కారణాల వలన ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు బావిస్తున్నారు.మృతుని కుమారుని ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

14న మద్యం, మాంసం విక్రయించొద్దని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

దేశ స్వాతంత్ర్యంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి హింసవాదాన్ని వ్యతిరేకించిన మహోన్నతమైన వ్యక్తి గాంధీ జన్మదిన ఏప్రిల్ 14వ తేదీన మద్యం మాంసం విక్రయాలు నిలిపి వేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య,డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ దగ్గుబాటి బాబురావు, మాజీ వార్డ్ సభ్యులు తుమ్మ కొమ్ము యోనా సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ పుట్టినరోజు అదేవిధంగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఏప్రిల్ 14 కావడంతో జీవహింసను కనీసం ఒక రోజైనా మహాత్ముల గౌరవార్థం నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో గొట్టెముక్కుల రాములు ఉన్నారు.



అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ ఉపాధ్యాయునిపై ఫిర్యాదు

నవతెలంగాణ-గుండాల



విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అండెం మాధవరెడ్డి ఏడాది కాలంగా విద్యార్థులకు చాక్లెట్లు, పైసలు ఆశ చూపి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పవద్దని కొట్టి భయ పెట్టేవాడని, దీంతో పిల్లలు ఇప్పటివరకు తమకు చెప్పలేదని తల్లిదండ్రులు తెలిపారు. విషయం బయటకు రావడంతో తల్లిదండ్రులు మిగతా విద్యార్థులను అడగడంతో టీచర్ తమపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ఆగ్రహించిన తల్లిదండ్రులు స్కూల్ కు వెళ్లగా అప్పటికే టీచర్ వెళ్లిపోయాడని తెలిపారు. దీంతో తల్లిదండ్రులు పిల్లలను తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిపై ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయునిపై ఫిర్యాదు అందిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ డి.యాకన్న తెలిపారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ శేషగిరిశర్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని సుబ్బారెడ్డిగూడెం, ఆలగడప చెరువులలో పూడిక తీస్తున్న పనులను సోమవారం ఎంపీడీఓ శేషగిరిశర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం ఆరు గంటలకు పనికి రావాలని కోరారు. ఎండ దెబ్బకు గురికాకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. ప్రతిరోజు రూ.300 వేతనం రావాలంటే రెండు మీటర్ల పొడవు రెండు మీటర్ల వెడల్పు 0.43 మీటర్ల లోతు పూడిక తీయాలన్నారు. అనంతరం ఆలగడప ఎంఐ ట్యాంక్ చెరువు పూడిక తీత పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీఓ కళావతి, ఇసి పురుషోత్తం టెక్నికల్ అసిస్టెంట్ సౌజన్య టెక్నికల్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

శివ లీలకు వైద్యో నారాయణ అవార్డు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

మనం ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ చక్రవర్తి వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కనగల్ మండల కేంద్రానికి చెందిన వైద్యురాలు, సామాజిక సేవకురాలు కంబాలపల్లి శివలీల చేస్తున్న సేవలను గుర్తించి వైద్యో నారాయణ అవార్డుకు అందజేశారు. సోమవారం జిల్లాకేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆమెను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, డిఎస్‌ఏ చారి, రాజు, రాజశేఖర్, వనం యాదగిరి, బ్రహ్మచారి, కృష్ణారెడ్డి, గుర్రంపోడు మండల అధ్యక్షులు కృష్ణమాచారి, సభ్యులు, యాదగిరి, కార్యదర్శి దశరథ సన్మానించారు.

జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యునిగా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-దేవరకొండ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకోపోవడం కోసం కృషి చేస్తున్న జాతీయ స్థాయి సంస్థ బహుజన సాహిత్య అకాడమి (బీ ఎస్ ఏ) నల్గొండ జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా దేవరకొండకు చెందిన డాక్టర్ చితపల్లి శ్రీనివాస్ గౌడ్ నియమిస్తూ బీ ఎస్ ఏ నేషనల్ ప్రెసిడెంట్ నల్లా రాధకృష్ణ సోమవారం ఉత్తర్వులు అందజేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పి ,సంబంధిత కల్చరల్ డిపార్ట్మెంట్ అధికారులకు నియామక పత్రాలు అందించారు. సెలక్షన్ కమిటీ మెంబర్ ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సామాజిక ఉద్యమకారులు, సామాజికవేత్తలు, మహనీయుల ఆశల కోసం పనిచేసేవారిని వివిధ రంగాలలో ప్రజల కోసం సేవ , నైపుణ్యత, సమాజ బాధ్యత కలిగినటువంటి వారిని గుర్తించి అవార్డుల కు ఎంపిక చేస్తామని తెలిపారు.



16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ లోని సీతారాంపురంలో ఎస్ కె.రహీం అనే వ్యక్తి తన ఇంట్లో ఎలాంటి ప్రభుత్వా అనుమతి లేకుండా, అక్రమంగా 16 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచడంతో నమ్మదగిన సమాచారంతో అతని ఇంటిలో రైడ్ చేయగా రేషన్ బియ్యం పట్టుకున్నట్టు తెలిపారు. అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

నగదు పట్టివేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్నికల నియమావళి లో భాగంగా చిట్యాల మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద సోమవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా వివిధ వ్యక్తుల వద్ద సరైన ఆధారాలు లేనందున వారి నుండి రూ2 లక్షల 80 వేలు సీజ్ చేయడం చేశారు. పట్టుకున్న డబ్బులను నల్లగొండ జిల్లా ట్రెజరీ ఆఫీస్ కు పంపించినట్లు ఎస్సై డి సైదా బాబా తెలిపారు.